RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 440 | 4 మంగళవారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## "మిస్టర్ డ్రామారావు"

### అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్



తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దివంగత ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఘాటు విమర్శలు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆయన్ని విస్మరించి, ఇప్పుడు ఆయన మరణంపై రాజకీయం చేస్తున్న 'మిస్టర్ డ్రామారావు' కేటీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించిందని పొంగులేటి ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఓటమి పాలైన తర్వాత ఆయనకు కనీసం రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి అయినా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సంతోష్ రావు, దామోదర్ రావు వంటి వారికి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ నాయకత్వం, పెద్ది సుదర్శన్ రెడ్డిని ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డిని వైద్య చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని, ఆయన అంత్యక్రియలను అధికారిక పోలీసు లాంఛనాలతో నిర్వహించి గౌరవించిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఉద్యమకారులను కేవలం ఓట్ల కోసం వాడుకుని, అధికారం, కీలక పదవులన్నీ కల్వకుంట్ల కుటుంబమే అనుభవించడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మరణాలను సైతం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి ధ్వజమెత్తారు.

## "ఎవరి సాయం లేకుండా ఎన్నికల

# అఫిడవిట్ నింపగలవా?

### ".. సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు




తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగాల భర్తీ చేపట్టలేదని విమర్శించారు. ఉద్యోగాలు రాక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని అన్నారు.రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. కనీసం 10 వేల పోస్టులు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరుద్యోగులు అడిగితే సీఎం రేవంత్ రెడ్డి "ఎండ్రిన్ తాగి చావండి" అన్నట్లుగా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు.ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను 'క్రిమినల్ వేస్ట్' అని సీఎం రేవంత్ సంబోధించడం బాధాకరమని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపిస్తూ "అసలైన క్రిమినల్ వేస్ట్ ఆయనే" అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో రాజ్యాంగ ప్రతితో తిరిగే రాహుల్ గాంధీకి తెలంగాణ నిరుద్యోగుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన 24 హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యార్హతపైనా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఆయన అసలు ఏం చదివారో కూడా అనుమానమేనని అన్నారు. ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్‌ను నింపగలరా? కనీసం ఒక్క ఉద్యోగ ఇంటర్వ్యూకైనా హాజరయ్యారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల కష్టాలు రేవంత్‌కు ఏమాత్రం తెలియవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా, కేంద్ర నిధుల కొరత ఉన్నా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలను ఎప్పుడు భర్తీ చేస్తుందో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## నిమ్స్‌లో 1000 రోబోటిక్ సర్జరీలు..

### - దేశంలోనే కొత్త రికార్డ్!



హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్య రంగంలో అరుదైన మైలురాయిని అధిగమించింది. మూడేళ్ల కంటే తక్కువ వ్యవధిలోనే 1000 రోబోటిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. దేశంలోని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో ఇదొక నూతన రికార్డు అని, సామాన్యులకు సైతం అత్యాధునిక రోబోటిక్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రభుత్వం పేర్కొంది.ఈ అద్భుత ఘనత సాధించిన నిమ్స్ డైరెక్టర్, యూరాలజీ అండ్ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు యూరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ ఆంకాలజీ, అనస్థీషియాలజీ, నర్సింగ్, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (నిమ్స్ పాలకమండలి అధ్యక్షుడు) ప్రత్యేకంగా అభినందించారు.మొత్తం 1000 శస్త్రచికిత్సలలో యూరాలజీ విభాగం 590, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ 248, సర్జికల్ ఆంకాలజీ 162 సర్జరీలు నిర్వహించాయి. వీటిలో 90 శాతానికి పైగా ఆపరేషన్లను ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకాల ద్వారా ఉచితంగా అందించడం గమనార్హం. రాడికల్ ప్రోస్టేటెక్టమీ, రాడికల్ సిస్టెక్టమీ, క్లిష్టమైన రోబోటిక్ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది.రోబోటిక్ శస్త్రచికిత్సల వల్ల కచ్చితత్వం మెరుగుపడుతుందని, శస్త్రచికిత్స అనంతరం నొప్పి, రక్తస్రావం తగ్గడంతో పాటు రోగులు వేగంగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. సామాన్య పౌరులకు అత్యుత్తమ వైద్య సేవలను చేరువ చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొంటూ నిమ్స్ బృందాన్ని ప్రశంసించారు.

## అశ్వారావుపేట అభివృద్ధే ధ్యేయం

### : మంత్రి తుమ్మల



అశ్వారావుపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. దమ్మపేట మండలం గండుగులపల్లిలోని తన నివాసంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని, రైతులకు తక్షణమే మొక్కలు సరఫరా చేయాలని సూచించారు. అటవీ, రెవెన్యూ శాఖలు జాయింట్ సర్వే నిర్వహించి పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.సీతారామ ప్రాజెక్టు కాలువల తవ్వకంలో భూసమస్యల నివారణకు సబ్ కెనాల్స్ బదులు పైప్‌లైన్ వ్యవస్థను పరిశీలించాలని సూచించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెల్లడించారు.

### జోగినులకు ప్రభుత్వం

## అండగా ఉంటుంది

### : పొన్నం ప్రభాకర్



లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జోగినుల కోసం కీలక ప్రకటనలు చేశారు. జోగినులకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఐడెంటిటీ కార్డులు (గుర్తింపు కార్డులు) జారీ చేయడంతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రజలందరికీ ఇది అత్యంత శుభదినమని, అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, విశిష్ట సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతరను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కాస్త ఒత్తిడి పెరిగినప్పటికీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో సేవలందించారని కొనియాడారు.జోగినులకు సమాజంలో తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినులను మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యులుగా నియమించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయ, హోం, మున్సిపల్ శాఖల సమన్వయంతో బోనాల ఏర్పాట్లను మరింత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. జోగినులకు అధికారిక గుర్తింపు కల్పించడంపై సంబంధిత శాఖ మంత్రితో చర్చించి త్వరలోనే తుది నిర్ణయం ప్రకటిస్తామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

### మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు



సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## టీఎంసీకి సుభాష్ చంద్రబోస్ మనవడి రాజీనామా



నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనవడు చంద్రకుమార్ బోస్ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే తాను పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన సోమవారం ప్రకటించారు. ఈ అనూహ్య పరిణామంపై టీఎంసీ అధిష్ఠానం స్పందించాల్సి ఉంది.చంద్రకుమార్ బోస్ రాజకీయ ప్రస్థానం గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారింది. 2016లో ఆయన బీజేపీలో చేరారు. ఆ పార్టీ తరపున 2016 అసెంబ్లీ ఎన్నికల్లో, 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలయ్యారు. పశ్చిమ బెంగాల్ బీజేపీ ఉపాధ్యక్షుడిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించారు. అయితే, నేతాజీ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమైందని ఆరోపిస్తూ 2023లో ఆ పార్టీకి రాజీనామా చేశారు.అనంతరం, 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆయన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అయితే, టీఎంసీలో చేరిన కొద్ది కాలానికే పార్టీని వీడటం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. బీజేపీ తర్వాత టీఎంసీకి కూడా ఆయన స్వస్తి పలకడంతో, బోస్ తదుపరి రాజకీయ అడుగులు ఎటువైపు ఉంటాయనే దానిపై సర్వత్రా చర్చ మొదలైంది.

RNI No Tel / 2012 /4241
# హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
4 మంగళవారం ఆగస్టు 2026

## అనాథ నుంచి అందాల వేదిక వరకు & పద్మ విజయ ప్రస్థానం



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు మండలానికి చెందిన పద్మ తన జీవిత పోరాటాన్ని విజయగాథగా మలుచుకుంది. చిన్నప్పటి నుంచే అమ్మానాన్నలు లేక అనాథగా పెరిగిన పద్మ, నవజీవన్ ఆశ్రమంలో పెరిగి చదువుకుంది.

జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురైనా, తన కలలను మాత్రం ఎప్పుడూ వదులుకోలేదు. చిన్నప్పటి నుంచే మోడలింగ్‌పై ఉన్న ఆసక్తిని నిజం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగింది.

తనకు మార్గనిర్దేశం చేసే వారు లేకపోవడంతో కొంతకాలం తన కల దూరమైనా, చదువు పూర్తయ్యాక ధైర్యంగా మోడలింగ్ రంగంలో అడుగుపెట్టింది. ఎన్నో అందాల పోటీల్లో పాల్గొంది. ప్రతి సారి ఎదురైన ఓటమిని నిరాశగా కాకుండా, విజయానికి మెట్టుగా భావించి మరింత కష్టపడింది. ఆ పట్టుదలకే ఫలితంగా ఇటీవల Veventz Groups నిర్వహించిన అందాల పోటీలో పాల్గొని »»Galaly of India Miss Andhra»» టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయం తన కృషికి, ఆత్మవిశ్వాసానికి, నిరంతర శ్రమకు దక్కిన గొప్ప గుర్తింపుగా నిలిచింది.

ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన Veventz Groups Beauty Pageant సంస్థ CEO Ê Founder శ్రీ దుర్గా ప్రసాద్ గారికి పద్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకం, అందించిన ప్రోత్సాహం మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయని ఆమె పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో ఘనంగా 'మిస్ & మిస్టర్ గాల' ఫ్యాషన్ షో పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌లో ఆగస్టు 8న నిర్వహించనున్న "మిస్ & మిస్టర్ గాల" ఫ్యాషన్ షో పోస్టర్‌ను జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే శ్రీ నవీన్ యాదవ్ గారు తన స్వగృహంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీ ఈవెంట్స్ సీఈఓ దుర్గా ప్రసాద్, జ్యోత్స్న నారాయణ్, తెలంగాణ పద్మ తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆగస్టు 8న జరగనున్న "మిస్ & మిస్టర్ గాల" ఫ్యాషన్ షో యువ ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## ఈనెల 9న బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ జాతర

### గాంధారి మైసమ్మ జాతర వాల్ పోస్టర్ విడుదల.



హైదరాబాద్ ఎస్టేట్ ఆగష్టు 03

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నేషనల్ హైవే పక్కన గల బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ దేవాలయంలో నిర్వహించనున్న ఆషాఢ మాస బోనాల జాతర వాల్ పోస్టర్‌ను సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు 9న జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులు బోనాలు సమర్పించుకోవచ్చని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరింది. జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని,

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా తాగునీరు, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జక్కుల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి. ఎంసత్యనారాయణ, పోరెడ్డి మొండి, ఏం కనకయ్య, కందునూరి రాజయ్య, వెనంక కుమార్, మొగిలి ఓదెలు, పారుపెల్లి తిరుపతి, భీమా శరత్, పల్లె ఓదెలు, మొగిలి గట్టయ్య, బాలాజీ భవాని, పూజారి లవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పేద ప్రజలకు భూములు పంపిణీ చేయాలి..

### గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్

నరసరావుపేట;వినుకొండ నియోజకవర్గంలోని గల బొల్లాపల్లి మండలం గండిగనుమల గ్రామ సర్వేనెంబర్ 430 లో ప్రభుత్వ బంజర భూమి ఏ 169.80 సెంట్లు కలదు. కొంతకాలం క్రితం గిరిజన, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేసి అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు సర్వే చేస్తామని రెవిన్యూ అధికారులు ఇంతవరకు చేపట్టడం లేదని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో డిఆర్ఓ అద్దయ్యకు సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కి అనేకసార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది. నేటి వరకు రెవిన్యూ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆ భూమి కొంతమేరకు గిరిజన ప్రజలు సాగు చేసుకుంటున్నారు. మరి కొంత భూమి బీడుగా ఉంది. నిరుపేదలైన గిరిజన ప్రజలకు భూ పంపిణీ చేస్తే వారి జీవన భృతికి ఉపయోగపడుతుందన్నారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమగ్ర సర్వే జరిపి నిరుపేద గిరిజనులకు భూములు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో




నరసరావుపేట గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి కోయ శ్రీను ఉపాధ్యక్షులు పాలపర్తి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు బి. రాంబాబు నాయక్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ల నియామకాలు చేపట్టాలి

### AIYF జిల్లా అధ్యక్షులు ధర్మారపు సాంబమూర్తి

సోమవారం జిల్లా కలెక్టర్ గారికి ఒూ€ఖీ జిల్లా సమితి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్లు నియమకాలు చేపట్టాలని మెమోరాండం అందించడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య(ఒూ€ఖీ )వరంగల్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు సాంబమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పట్టణ ప్రాంతంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 7 ఉన్నాయి అందులో రంగసాయిపేట 42వ డివిజన్ పరిధిలో ఉన్న బజూఫ్త్రుఎ గత కొన్ని నెలలుగా పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్ లేకపోవడం వలన స్థానికంగా ఉన్న పేద ప్రజలు మెరుగైన వైద్యం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంతేకాక చింతల్ దేశాయిపేట్ పోర్టు వరంగల్ ప్రాంతాలలో ఉన్న యుపిఎస్సి లలో లాబ్ టెక్నీషియన్లు ఉద్యోగులు లేక ప్రజలకు అవసరమైనటువంటి టెస్టుల కోసం బయటికి రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి మరికొన్ని ప్రాంతాలలో ఫార్మసిస్టులు మెయిల్ అసిస్టెంట్లు ఫోర్త్ గ్రేడ్ ఉద్యోగులు లేరు హైదరాబాద్ మహానగరం తర్వాత రెండవ మహానగరంగా పేరు గావించిన గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ల కొరత మరియు సిబ్బంది కొరతతో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులపై స్థానిక కలెక్టర్ చొరవ తీసుకోవాలని సత్వరమే నియమకాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఒూ€ఖీ గా డిమాండ్ చేస్తా ఉన్నాం లేనిపక్షంలో భవిష్యత్తులో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద సంఖ్యలో ప్రజలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తోటరాజు జిల్లా సమితి సభ్యులు సోమారపు నవీన్ ఎండి పాషా ఎండి నసురుద్దీన్ బర్ల రవి తదితరులు పాల్గొన్నారు

## గుమ్మడవెల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మంకాలమ్మ బీరప్ప బోనాలు ఘనంగా జరిగాయి



హైదరాబాద్ ఎస్టేట్ గంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 3

తెలంగాణ సంస్కృతిక సాంప్రదాయాలకు ప్రత్యేకంగా బోనాల పండుగ ఉత్సవాలు హిందూ సాంప్రదాయ ప్రకారం. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గుమ్మడపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహంకాళి బీరప్ప బోనాలు తొలి బోనాలు ఘనంగా చేయడం జరిగింది మహంకాళి అమ్మవారి దివ్య కరుణాకటాక్షాలు గ్రామంలో అందరూ చల్లగా ఉండాలని అందరిపై ఉండాలని కోరడం జరిగింది ఈ పవిత్ర బోనాల మహోత్సవం ప్రతి భక్తుని జీవితంలో ఆనందం ఆధ్యాత్మిక చైతన్యం శుభసంకల్పాలు నింపాలని కోరుతున్నారు భక్తిశ్రద్ధలతో సమర్థించే ప్రతిభవనం అమ్మవారికి ప్రతీకారమైన ప్రతి ఇంటిలో ఆరోగ్యం ఐశ్వర్య ఆనందం శాంతి సౌభాగ్యం సౌకర్యాలు అని కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి అదేవిధంగా బోనాలు పూర్తి అయిన తర్వాత శ్రీ అమ్మవారు తీర్థప్రసాద్ తీసుకొని గ్రామస్తులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు గుమ్మడవెల్లి గ్రామస్తులు కురుమ కులస్తులు సహకరించినందుకు కురుమ సంఘం పెద్దలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది

## ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ల నియామకాలు చేపట్టాలి

### AIYF జిల్లా అధ్యక్షులు ధర్మారపు సాంబమూర్తి




సోమవారం జిల్లా కలెక్టర్ గారికి AIYF జిల్లా సమితి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్లు నియమకాలు చేపట్టాలని మెమోరాండం అందించడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య(ఒూ€ఖీ )వరంగల్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు సాంబమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పట్టణ ప్రాంతంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 7 ఉన్నాయి అందులో రంగసాయిపేట 42వ డివిజన్ పరిధిలో ఉన్న బజూఫ్త్రుఎ గత కొన్ని నెలలుగా పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్ లేకపోవడం వలన స్థానికంగా ఉన్న పేద ప్రజలు మెరుగైన వైద్యం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంతేకాక చింతల్ దేశాయిపేట్ పోర్టు వరంగల్ ప్రాంతాలలో ఉన్న యుపిఎస్సి లలో లాబ్ ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ల నియామకాలు చేపట్టాలి

AIYF జిల్లా అధ్యక్షులు ధర్మారపు సాంబమూర్తి

సోమవారం జిల్లా కలెక్టర్ గారికి ఒూ€ఖీ జిల్లా సమితి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్లు నియమకాలు చేపట్టాలని మెమోరాండం అందించడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య(AIYF )వరంగల్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు సాంబమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పట్టణ ప్రాంతంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 7 ఉన్నాయి అందులో రంగసాయిపేట 42వ డివిజన్ పరిధిలో ఉన్న బజూఫ్త్రుఎ గత కొన్ని నెలలుగా పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్ లేకపోవడం వలన స్థానికంగా ఉన్న పేద ప్రజలు మెరుగైన వైద్యం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంతేకాక చింతల్ దేశాయిపేట్ పోర్టు వరంగల్ ప్రాంతాలలో ఉన్న యుపిఎస్సి లలో లాబ్ టెక్నీషియన్లు ఉద్యోగులు లేక ప్రజలకు అవసరమైనటువంటి టెస్టుల కోసం బయటికి రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి మరికొన్ని ప్రాంతాలలో ఫార్మసిస్టులు మెయిల్ అసిస్టెంట్లు ఫోర్త్ గ్రేడ్ ఉద్యోగులు లేరు హైదరాబాద్ మహానగరం తర్వాత రెండవ మహానగరంగా పేరు గావించిన గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ల కొరత మరియు సిబ్బంది కొరతతో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులపై స్థానిక కలెక్టర్ చొరవ తీసుకోవాలని సత్వరమే నియమకాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఒూ€ఖీ గా డిమాండ్ చేస్తా ఉన్నాం లేనిపక్షంలో భవిష్యత్తులో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద సంఖ్యలో ప్రజలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తోటరాజు జిల్లా సమితి సభ్యులు సోమారపు నవీన్ ఎండి పాషా ఎండి నసురుద్దీన్ బర్ల రవి తదితరులు పాల్గొన్నారుటెక్నీషియన్లు ఉద్యోగులు లేక ప్రజలకు అవసరమైనటువంటి టెస్టుల కోసం బయటికి రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి మరికొన్ని ప్రాంతాలలో ఫార్మసిస్టులు మెయిల్ అసిస్టెంట్లు ఫోర్త్ గ్రేడ్ ఉద్యోగులు లేరు హైదరాబాద్ మహానగరం తర్వాత రెండవ మహానగరంగా పేరు గావించిన గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ల కొరత మరియు సిబ్బంది కొరతతో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులపై స్థానిక కలెక్టర్ చొరవ తీసుకోవాలని సత్వరమే నియమకాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని AIYF గా డిమాండ్ చేస్తా ఉన్నాం లేనిపక్షంలో భవిష్యత్తులో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద సంఖ్యలో ప్రజలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తోటరాజు జిల్లా సమితి సభ్యులు సోమారపు నవీన్ ఎండి పాషా ఎండి నసురుద్దీన్ బర్ల రవి తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల సంక్షేమానికి రూ.116 కోట్ల విడుదల

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి డా. వాకాటి శ్రీహరి ముదిరాజ్ ల చిత్ర పటానికి పాలాభిషేకం



హైదరాబాద్, ఆగస్టు 3:

తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న బీసీ బిడ్డ, రాష్ట్ర మంత్రి డా. వాకాటి శ్రీహరి ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి, మత్స్యకార కుటుంబాల అభ్యున్నతినే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా తీసుకుని రూ.116 కోట్లను మత్స్యకారుల సంక్షేమం కోసం విడుదల చేయించడం పట్ల రాష్ట్రంలోని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి డా. వాకాటి శ్రీహరి ముదిరాజ్ లకు రాష్ట్రంలోని ప్రతి మత్స్యకారుడు కృతజ్ఞతలు తెలియజేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు భీమ లక్ష్మణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. అనంతరం హైదరాబాద్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే , రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలాగే తెలంగాణ రాష్ట్ర మంత్రి డా. వాకాటి శ్రీహరి ముదిరాజ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

## ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన కొలనుగూడ సర్పంచ్




హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 3
ఇబ్రహీంపట్నం నుండి ఆకులమైలారం వెళ్లే అన్ని బస్సులు కోలన్ గూడ గ్రామంలో నుండి వెళ్ళాల్సిందిగా కోలన్ గూడ సర్పంచ్ గోరికెలా బీరప్ప మరియు రాసూరి కరణ్ ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది.

## ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలి

### డిమాండ్లు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

### పిఆర్టియుటిఎస్




గీసుగొండ, ఆగష్టు 03 హైదరాబాద్ ఎస్టేట్:
రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, విద్యా రంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పిఆర్టియుటిఎస్ గీసుగొండ మండల శాఖ డిమాండ్ చేసింది. ఎన్నికల హామీల అమలుతో పాటు పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు సంఘం హెచ్చరించింది. పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీపీఎస్ (సీపీఎస్) విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, జి.ఓ. 010 ప్రకారం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతన శ్రేణి అమలు చేయాలని, అలాగే పెండింగ్ బిల్లులన్నింటినీ ఎలాంటి జాప్యం లేకుండా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాస్ తో పాటు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి వరం..

### అవగాహన పెంపే లక్ష్యం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 3:-
రంగారెడ్డి జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల (ఆగస్టు 17) సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన ప్రచార పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి, జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి స్వర్ణలత, అడ్మినిస్ట్రేషన్ అధికారి సునీల్, వివిధ శాఖల అధికారులు, సీడీపీఓలు, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శిశువుకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ ఆహారమని పేర్కొన్నారు. పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం అత్యంత అవసరమని, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే అందించాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారంతో పాటు రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలు కొనసాగిస్తే పిల్లల ఎదుగుదల, రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని తెలిపారు. తల్లిపాలు శిశువును అనేక అంటువ్యాధుల నుంచి రక్షించడమే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని వివరించారు. ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాల థీమ్ "తల్లిపాలకు ప్రాధాన్యత ఇద్దాం.. సుస్థిరమైన సహాయ వ్యవస్థలను ఏర్పాటు చేద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తల్లిపాలు ఇవ్వడం తల్లి ఒక్కరి బాధ్యత కాదని, కుటుంబం, సమాజం, ప్రభుత్వం కలిసి ప్రోత్సహించాల్సిన అంశమని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ మాట్లాడుతూ, ఆగస్టు 1 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, అవగాహన సదస్సులు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులు తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి శిశువుకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అందించేలా సహకరించాలని ఆమె కోరారు.


# ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ల నియామకాలు చేపట్టాలి

## AIYF జిల్లా అధ్యక్షులు ధర్మారపు సాంబమూర్తి

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ సోమవారం జిల్లా కలెక్టర్ గారికి-చాక్షీ జిల్లా సమితి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్లు నియమకాలు చేపట్టాలని మెమోరాండం అందించడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య(AIYF )వరంగల్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు సాంబమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పట్టణ ప్రాంతంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 7 ఉన్నాయి అందులో రంగసాయిపేట 42వ డివిజన్ పరిధిలో ఉన్న బజూస్త్రషె గత కొన్ని నెలలుగా పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్ లేకపోవడం వలన స్థానికంగా ఉన్న పేద ప్రజలు మెరుగైన వైద్యం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంతేకాక చింతల్ దేశాయిపేట్ పోర్టు వరంగల్ ప్రాంతాలలో ఉన్న యుపిఎస్సి లలో లాబ్ టెక్నీషియన్లు ఉద్యోగులు లేక ప్రజలకు అవసరమైనటువంటి టెస్టుల కోసం బయటికి రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి మరికొన్ని ప్రాంతాలలో ఫార్మసిస్టులు మెయిల్ అసిస్టెంట్లు ఫోర్త్ గ్రేడ్ ఉద్యోగులు లేరు హైదరాబాద్ మహానగరం తర్వాత రెండవ మహానగరంగా పేరు గావించిన గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ల కొరత మరియు సిబ్బంది కొరతతో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులపై స్థానిక కలెక్టర్ చొరవ తీసుకోవాలని సత్వరమే నియమకాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని AIYF గా డిమాండ్ చేస్తా ఉన్నాం లేనిపక్షంలో భవిష్యత్తులో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద సంఖ్యలో ప్రజలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తోటరాజు జిల్లా సమితి సభ్యులు సోమారపు నవీన్ ఎండి పాషా ఎండి నసురుద్దీన్ బర్ల రవి తదితరులు పాల్గొన్నారు




# హైదరాబాద్‌కు చెందిన సాహితీవేత్త కడెం ధనంజయ్యకు వరుసగా అనేక పురస్కారాలు.



హైదరాబాద్ ఎస్టేట్, ఆగస్టు 2:
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్, చింతలకుంటకు చెందిన ప్రముఖ కవి, "సాహితీ రత్న అవార్డీ" కడెం ధనంజయ్య గారికి వరుసగా అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. స్వదేశ్ సంస్థాన్ ఇండియా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం2026 సందర్భంగా ప్రదానం చేస్తున్న లి"మదర్ ఇండియా అవార్డు2026"లికు ఆయన ఎంపికయ్యారు. దేశ నిర్మాణం, సామాజిక సేవ, సాహిత్య రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రకటించినట్లు అవార్డు ధృవపత్రంలో పేర్కొన్నారు. అంతకుముందు తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లి"బాలకార్మిక దినోత్సవ కవితా పోటీ"లిలో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అలాగే గ్లోబల్ హ్యూమన్ ఫౌండేషన్ హైదరాబాద్ నిర్వహించిన ఉగాది పురస్కారాలు2026లో సాహిత్య రంగంలో చేసిన విశేష కృషికి గాను ఆయనకు మరో ప్రశంసాపత్రం ప్రదానం చేశారు.
సాహిత్యం, సామాజిక సేవల ద్వారా సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న కడెం ధనంజయ్యకు వరుసగా లభిస్తున్న ఈ జాతీయ, సాంస్కృతిక గౌరవాలపై సాహితీ ప్రముఖులు, మిత్రులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.




# స్వరాంజలి విజయవంతం..

### - కన్వీనర్ కోట చార్లెస్‌కు ఘన సన్మానం

### - ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంఎస్. జానకి స్మారక సంగీత విభావరి నిర్వహణకు ప్రశంసలు..

### - శాలువాతో సత్కరించిన గ్రామస్తులు

వరంగల్, ఆగస్టు 3 హైదరాబాద్ ఎస్టేట్:
హనుమకొండలోని అంబేద్కర్ ఆడిటోరియంలో దిగ్గజ నేపథ్య గాయకులు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి స్మారకార్థం నిర్వహించిన "స్వరాంజలి" సంగీత విభావరి ఘన విజయాన్ని సాధించింది. ప్రముఖ రచయిత, గాయకుడు, స్వరకర్త, తబలా విద్వాంసుడు కోట చార్లెస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సంగీత విభావరి కళారసికులను విశేషంగా ఆకట్టుకుని వరంగల్ జిల్లా సాంస్కృతిక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్వరాంజలి కన్వీనర్ కోట చార్లెస్ను ఆయన స్వగ్రామమైన గొర్రెకుంటకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలెపాక సుమన్, కాంటెస్ట్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆయన సాహిత్య, సంగీత, సాంస్కృతిక సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సంగీత సంస్కృతిని పరిరక్షిస్తూ దిగ్గజ గాయకుల స్మృతిని భావితరాలకు చేరవేసే లక్ష్యంతో నిర్వహించిన "స్వరాంజలి" కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. కళా, సాహిత్య, సంగీత రంగాలకు కోట చార్లెస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కందుల అశోక్, మాజీ సర్పంచులు జన్ను రేణుక, మ్యాదరబోయిన చక్రపాణి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల సంపత్, కాంటెస్ట్ కార్పోరేటర్ ఎలగొండ, ప్రవీణ్ మాజీ వార్డు సభ్యులు ల్యాదల్ల నవీన్, కందుల రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు బుర్ర కవిత, కొగిల పద్మ, ల్యాదల్ల ఆనంద్, జెల్ల రాజు, రాజేందర్, సురేందర్, నర్సయ్య, బందెల ప్రవీణ్, భైరపాక ప్రేమ్‌సాగర్, కట్కూరి సారయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని కోట చార్లెస్‌ను




అభినందించారు. అనంతరం కోట చార్లెస్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. వరంగల్ జిల్లా సాంస్కృతిక రంగానికి విశిష్ట గుర్తింపు తీసుకొచ్చేలా నిర్వహించిన "స్వరాంజలి" సంగీత విభావరి విజయవంతం కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# దేవరకొండలో MG ఎలక్ట్రికల్ స్కూటీ షాప్‌ను ప్రారంభించిన దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి దేవరకొండ
దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీ+ ఎలక్ట్రికల్ స్కూటీ షాప్‌ను దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో ఎలక్ట్రిక్ స్కూటీలు ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉండటమే కాకుండా, కాలుష్యాన్ని తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

దేవరకొండలో ఇటువంటి ఆధునిక సేవలు అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి, వ్యాపార రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచ్ ఆడారపు హరిక్రిష్ణ,బొడ్డుపల్లి కృష్ణ ,ఇలియాస్ పటేల్,మాడం రాములు, ముదిగొండ హరిదాస్, అఫ్రోజ్, అంజి, శ్రీనివాస్,యజమానులు గండూరి లక్ష్మణ్,సాగర్,పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వడ్ల సత్యనారాయణ

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా దత్తు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రవీణ్ కృష్ణ చారి ఆగస్టు 03:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ పట్టణంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, శాసనమండలి సభ్యులు నెల కంటి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ గార్లు హాజరైనారు. మహాసభలలో జిల్లా నలుమూలల నుండి 250 మంది ప్రతినిధులు అనేక సమస్యలపై తీర్మానాలు చర్చించుకోవడం జరిగింది భవిష్యత్తు కర్తవ్యం మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించుకోవడం జరిగింది.ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుగా వడ్ల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీ.దత్తు నాయక్ 9మంది ఆఫీస్ బేరర్స్, 35 మంది కార్యవర్గ సభ్యులుగా, 57 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా మహాసభ ప్రతినిధులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీ దత్తు నాయక్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వారు మాట్లాడుతూ నాకు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యతను కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాడుతామని, కార్మికుల






శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా నాయకత్వం పానుగంటి పర్వతాలు రామస్వామి మిగతా ఆఫీస్ బేరర్లకు ప్రత్యేకమైనటువంటి తెలియజేశారు..ఎండి యూసుఫ్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు

# ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్ గాలా2026, కడలి రోహిత్ కుమార్తె జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డా. పిట్టా వరప్రసాద్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధికాకినాడ, ఆగస్టు 2, 2026:
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి డా. పిట్టా వరప్రసాద్ ఆదివారం కాకినాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్ గాలా2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి కృషి చేస్తున్న నేతలు, కళాకారులు, నేయకారులను ఆయన అభినందిస్తూ, చేతివృత్తుల పరిరక్షణకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అనంతరం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కడలి సత్యమూర్తి కుమారుడు కడలి రోహిత్ కుమార్తె జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా, ఉన్నత భవిష్యత్తుతో ఎదగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ



సభ్యులను అభినందించారు.ఈ రెండు కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు, హ్యాండ్లూమ్ రంగ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు



# గ్రామాభివృద్ధికి గ్రామసభలే వేదిక

## - శాయంపేటలో గ్రామసభ..

## - ప్రజా సమస్యలపై విస్తృత చర్చ, అభివృద్ధి కార్యాచరణపై సూచనలు

గీసుగొండ, ఆగష్టు 03 హైదరాబాద్ ఎస్టేట్:
మండలంలోని శాయంపేట (హెచ్) గ్రామంలో గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంపై గ్రామస్థులు, వార్డు సభ్యులతో విస్తృతంగా చర్చించి వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని సభలో నిర్ణయించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని మరింత వేగవంతం చేయడమే గ్రామసభల ప్రధాన లక్ష్యమని సర్పంచ్ గాలి యాకయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, ఉప సర్పంచ్ ఊరుగొండ అనితమురళి, వార్డు సభ్యులు గాలి అనిల్, కొంగర సారిబాబు, సుధమల్ల పవన్, గాలి కళావతి, జూల రమేష్, తాళ్లపెల్లి చంద్రమోహన్, తండా సరస్వతి, మామిడి శ్రీవిద్య, శ్రీరాముల ఉషశ్రీ, మహిళా సీఏ సభ్యులు కొంగర మహాలక్ష్మి, గాలి కోమల, అంగన్‌వాడీ టీచర్లు బత్తిని ఉమ, కొంగర శిల్ప, ఫీల్డ్ అసిస్టెంట్ జూల విజయ, ఆశా కార్యకర్తలు గాలి వనిత, కొంగర రజిత, పంచాయతీ కార్యదర్శి సునీల్, కారోబార్ అట్లా




కట్టమల్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 102 అర్జీలు..

## త్వరిత పరిష్కారమే లక్ష్యం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 3:-
ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 102 ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. బాధితులు తమ సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్‌కు వివరించి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని, ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించాలని స్పష్టం చేశారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వారపు ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 33 వినతులు, ఇతర శాఖలకు సంబంధించిన 69 వినతులు అందగా, మొత్తం 102 అర్జీలు నమోదు అయ్యాయి. వీటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్లు కాదు... మరణ మార్గాలుగా మారాయి!

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే శ్రీ సంజీవరెడ్డి గారికి బీఎస్పీ హెచ్చరికతో కూడిన విజ్ఞప్తి




నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం మాట్లాడుతూ, ఎంజీ వక్కరేని, నాగలిగిద్ద, ఇరాక్‌పల్లి, శాఖాపూర్, సిర్గాపూర్ మండలాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల రహదారులు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని ప్రధాన రహదారులు కూడా గుంతలమయంగా మారి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని, అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు సకాలంలో చేరలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సంజీవరెడ్డి గారు వెంటనే స్పందించి, దెబ్బతిన్న అన్ని రహదారులను అత్యవసర ప్రాతిపదికన మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు."ప్రజల ప్రాణాలు ముఖ్యమా?లేక ప్రభుత్వ నిర్లక్ష్యమా? ఇకనైనా మేల్కొని వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టండి. ప్రజల సహనాన్ని పరీక్షించవద్దు. రోడ్లు అభివృద్ధికి ప్రతీకలు కావాలి, మరణ మార్గాలు కాదు." అని అనుముల తుకారం ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు మలికి దొడ్డి పండరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్‌నినోకు ముందస్తు వ్యూహం..

## రైతులకు సాగు మార్గదర్శిని ఆవిష్కరణ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 3:-
రంగారెడ్డి: ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా రూపొందించిన ప్రత్యేక సాగు మార్గదర్శక పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ రూపొందించిన ఈ పుస్తకంలో స్థానిక పరిస్థితులకు అనుగుణమైన ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు, నీటి వినియోగ సామర్థ్యం, పంటల నిర్వహణ, శాస్త్రీయ సాగు పద్ధతులపై సమగ్ర సూచనలు పొందుపరిచారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు నీటి వనరులను సమర్థంగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. నిపుణుల కమిటీ రూపొందించిన ఈ మార్గదర్శిని రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను చేరవేసి మెరుగైన దిగుబడులు సాధించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈ పుస్తకంలోని సూచనలను ప్రతి రైతుకు చేరవేసి అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని ఆదేశించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
4 మంగళవారం ఆగస్టు 2026

# ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో మోసం..

## వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 3:-
జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో కొందరు వ్యక్తులు వ్యాపారులను మోసగించే ప్రయత్నాలు చేస్తున్నారని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ కుమార్ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులమంటూ పరిచయం చేసుకుంటూ, లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు, ట్రైనింగ్ సర్టిఫికెట్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు శాఖ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇటువంటి మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, ఎలాంటి నగదు చెల్లించవద్దని వ్యాపారులకు సూచించారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు, శిక్షణ కార్యక్రమాలు లేదా ఇతర అధికారిక సేవలకు సంబంధించి అవసరమైన సమాచారం కోసం నేరుగా జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులను మాత్రమే సంప్రదించాలని పేర్కొన్నారు. అన్ని సేవలు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అందించబడతాయని, మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇటీవల సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యాపారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించిన మనోజ్ కుమార్, అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసపూరిత ఘటనలు ఎదురైతే వెంటనే జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించి ఆర్థిక నష్టాలను నివారించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తల్లిపాలే బిడ్డకు తొలి రక్షణ




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 3:-
ఆదిభట్ల: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆదిభట్ల సర్కిల్-15 పరిధిలో సమీకృత శిశు అభివృద్ధి సేవల (ఐసీడీఎస్) శాఖ, జీహెచ్ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది "ఆరోగ్యకరమైన జీవితానికి తల్లిపాలే తొలి అడుగు మంచి విధానాలను మరింత బలోపేతం చేద్దాం" అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల అవసరం, ప్రయోజనాలపై అధికారులు వివరించారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో ముఖ్యమని, తొలి ఆరు నెలల పాటు ఎలాంటి ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వకుండా తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. తల్లిపాలలో శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు సహజసిద్ధంగా లభిస్తాయని, అవి రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊబకాయం వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ మున్సిపల్ కమిషనర్ బి.ఎన్.కె. రమేష్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు బి.వై. భాస్కర్, ఐసీడీఎస్ పర్యవేక్షకులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల్లో తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, ప్రతి శిశువుకు తల్లిపాలే ఉత్తమమైన ఆహారమనే విషయాన్ని ఇంటింటికీ చేర్చాలని అధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య సూచనలు అందించి, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు.

# కేబుల్ ఛానళ్ళకు అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలి

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్, ఆగస్టు 03: రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులతో కలిసి సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అక్రెడిటేషన్ల ప్రక్రియ ప్రారంభమై నాలుగైదు నెలలవుతున్నా, ఇంతవరకు అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులు అందలేదని, ముఖ్యంగా కేబుల్ ఛానళ్ళకు సంబందించిన జర్నలిస్టులకు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని మామిడి సోమయ్య అన్నారు. ఇప్పటివరకు అనేక కొర్రీలు పెట్టి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్యను పరిష్కరించలేదని, జిల్లాల్లో డీపీఆర్వోలు కేబుల్ ఛానల్ జర్నలిస్టులను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అన్ని అర్హతలున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులివ్వాలని, జిల్లా కేంద్రంలో స్టూడియో ఉండాలన్న నిబంధనను సడలిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంఐబీ రిజిస్ట్రేషన్ తో ఐపీ బాక్స్ ల ద్వారా నడుస్తున్న అన్ని ఛానళ్ళకు కూడా అక్రెడిటేషన్ కార్డులివ్వాలని మామిడి సోమయ్య కోరారు. కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ల సమస్య అతి త్వరలోనే పరిష్కారమవుతుందని స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులందరికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, కేబుల్ ఛానళ్ళ ప్రతినిధులు మహ్మద్ షఫీవుద్దీన్, జీవన్ కుమార్ గౌడ్, ఫారూఖ్ పటేల్, జూలూరు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ తోటల్లో వక్క సాగుపై రైతుల దృష్టి

## అంతర పంటలతో అదనపు ఆదాయమే లక్ష్యం..

## మడకశిరలో వక్క తోటలను పరిశీలించిన గీసుగొండ రైతులు



గీసుగొండ, ఆగస్టు 3 హైదరాబాద్ ఎస్టేట్:
పామాయిల్ సాగుతో పాటు అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలపై గీసుగొండ మండల రైతులు దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని ఎలుకుర్తి, అరెపల్లి గ్రామాలకు చెందిన పామాయిల్ రైతులు అనంతపురం జిల్లా మడకశిరలోని వక్క (పోక) తోటలను సందర్శించి సాగు విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పామాయిల్ తోటల్లో అంతర పంటగా వక్క సాగు చేపట్టే అవకాశాలు, మొక్కల పెంపకం, నాటే విధానం, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, పంట సంరక్షణ, దిగుబడి, మార్కెట్ అవకాశాలపై రైతులు సమగ్రంగా అవగాహన పొందారు. భూమిని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశాలపై రైతులు ప్రత్యేకంగా అధ్యయనం చేశారు. వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటల సాగు వైపు రైతులు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పామాయిల్ తోటల్లో వక్క సాగు సాధ్యాసాధ్యాలపై నిర్వహించిన అధ్యయన పర్యటన రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ సాగుపై మరింత ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. ఈ అధ్యయన పర్యటనలో కోట్ర రఘుపతి రెడ్డి, ఐలోని జైపాల్ రెడ్డి, కోట్ర వీరారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వాడికారి తిరుపతి, తిరుపతి రెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల 'ఇన్వెస్టిచర్' వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, విజేతలకు ప్రశంస పత్రాలు అందజేసిన గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ గారు..!

గడ్డిఅన్నారం బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన 'ఇన్వెస్టిచర్' (్ౕఞబఁవత్ ౘమఘఁవతీంష్ట్రఱజూ) వేడుకలకు గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ భవాని ప్రవీణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయి ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థి నాయకులకు, వివిధ పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు...
ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి శ్రీ భవాని ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ:
"నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులు మరియు నాయకులు! పాఠశాల దశ నుంచే విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఎన్నికల విధానం మరియు నాయకత్వ బాధ్యతలపై అవగాహన కల్పించడం చాలా అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే గొప్ప నాయకులుగా ఎదిగేందుకు ఎంతో దోహదపడతాయి. విద్యార్థుల్లో నాయకత్వ పటిమను వెలికితీసేలా ఇటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి నా హృదయపూర్వక అభినందనలు."
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం (Faculty), విద్యార్థులు మరియు శ్రీ భవాని ప్రవీణ్ కుమార్ గారి వెంట గడ్డిఅన్నారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు, ముఖ్య శ్రేణులు పాల్గొన్నారు...

`` Team Bhavani Praveen

# మచ్చాపూర్ ఆటో అడ్డా వివాదంపై పోలీసుల జోక్యం

## - ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్..
## - చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు
## - గీసుగొండ పోలీసులు




గీసుగొండ, ఆగస్టు 3 హైదరాబాద్ ఎస్టేట్:
మచ్చాపూర్ ఆటో అడ్డా వినియోగానికి సంబంధించి మచ్చాపూర్, ఎలుకుర్తి, అరెపల్లి గ్రామాల ఆటో డ్రైవర్ల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో గీసుగొండ పోలీసులు అప్రమత్తమయ్యారు. వివాదం మరింత ముదరకుండా ముందస్తు చర్యగా ప్రాంతీయ రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులతో కలిసి ఇరు గ్రామాల ఆటో యూనియన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ సందర్భంగా ప్రభుత్వ అనుమతితో ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్‌ల వినియోగానికి సంబంధించిన నిబంధనలను అధికారులు వివరించారు. మోటారు వాహన చట్టం ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పర్మిట్, ఫిట్‌నెస్, బీమా తదితర అవసరమైన పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు, రవాణా శాఖ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఆటో యూనియన్లు లేదా వ్యక్తులు ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ఇతర ఆటో డ్రైవర్లను అడ్డుకోవడం, బెదిరించడం, బలవంతంగా ఆటో స్టాండ్‌ల వినియోగాన్ని నిరోధించడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించబోమని పోలీసులు హెచ్చరించారు. అలాంటి ఘటనలు చోటుచేసుకుంటే అమలులో ఉన్న చట్టాల ప్రకారం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇరు గ్రామాల ఆటో డ్రైవర్లు పరస్పర అవగాహనతో సేవలు అందించాలని, వివాదాలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలు శాంతి, సామరస్యాలను పరిరక్షిస్తూ పోలీసు శాఖ, రవాణా శాఖ అధికారులకు సహకరించాలని గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ విజ్ఞప్తి చేశారు.

# పాత పేర్లతో శిలాఫలకం.. అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 3:-
రంగారెడ్డి జిల్లాలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆవిష్కరించిన శిలాఫలకంపై ప్రస్తుతం పదవుల్లో లేని అధికారుల పేర్లు ముద్రించడంపై వివాదం నెలకొంది. అధికారులు కనీస పరిశీలన లేకుండానే శిలాఫలకాన్ని సిద్ధం చేయించారని ప్రజలు, ప్రజాప్రతినిధులు విమర్శిస్తున్నారు.
రోడ్డు అభివృద్ధి సంస్థ (రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) చైర్మన్‌గా మల్‌రెడ్డి రాంరెడ్డి పదవీకాలం గత నెల 9తో ముగిసినప్పటికీ, ఈరోజు ఆవిష్కరించిన శిలాఫలకంపై ఆయన పేరే కొనసాగడం చర్చనీయాంశంగా మారింది.
అలాగే మూడు నెలల క్రితమే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా కిరణ్మయి బాధ్యతలు స్వీకరించినప్పటికీ, శిలాఫలకంలో మాజీ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పేరు ఉండటం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.
ప్రభుత్వ కార్యక్రమాల్లో శిలాఫలకాలపై ప్రస్తుత హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారుల పేర్లను మాత్రమే ముద్రించడం ప్రోటోకాల్‌లో భాగమని తెలిసినా, పాత వివరాలతో శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సత్తు వెంకటరమణారెడ్డి, ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సంఘటన జిల్లాలో అధికారుల పనితీరుపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది.

# బీడీఎల్ కాలనీ బోనాల వేడుకలు వైభవంగా నిర్వహణ





హైదరాబాద్‌లోని బీడీఎల్ కాలనీలో ఆదివారం బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో బిట్టు విజయ్, ఆడిగం అరుణ్, కాటకం ఆదివయ్య తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయగా, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# మున్సిపల్ కార్మికుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

## - సమ్మెకు సీపీఎం పూర్తి సంఘీభావం..


## - రక్షణ పరికరాలతో పాటు సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్





పరకాల, ఆగస్టు 3 హైదరాబాద్ ఎస్టేట్:
పరకాల మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేపట్టిన సమ్మెకు సీపీఎం పార్టీ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండావానా తేడా లేకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడం సమంజసం కాదన్నారు. విధి నిర్వహణలో కార్మికుల భద్రతకు అవసరమైన చెప్పులు, గ్లౌజులు, మాస్కులు, సబ్బులు, నూనెలు, రెయిన్‌కోట్లు వంటి రక్షణ సామగ్రిని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులు లేవనెత్తిన ఇతర సమస్యలను కూడా ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని మున్సిపల్ అధికారులు, పాలకవర్గాన్ని కోరారు. కార్మికుల సంక్షేమం, భద్రత విషయంలో నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, మున్సిపల్ పాలకవర్గం పట్టించుకోకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బొచ్చు కళ్యాణ్ హెచ్చరించారు.

# రాంపల్లి శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతిదీ మల్కాజ్గిరి
మల్కాజ్‌గిరి కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాల సందర్భంగా
మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారిని ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలరం బండ్ల విరగింపు కార్యక్రమంలో కూడా శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసుల సేవలకు క్రీడలే కొత్త ఉత్సాహం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 3:-
ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోభానగర్‌లో ఉన్న తెలంగాణ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) మూడో బెటాలియన్‌లో నిర్వహించిన ఇంటర్నల్ స్పోర్ట్స్ మీట్‌ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. బెటాలియన్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కాగడా వెలిగించి క్రీడాపోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం నిరంతరం ఒత్తిడి, సవాళ్ల మధ్య విధులు నిర్వహించే పోలీసులకు క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. క్రీడాస్ఫూర్తి పోలీసుల విధి నిర్వహణలో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి మూడో బెటాలియన్‌లో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఇబ్రహీంపట్నం కుటుంబ సభ్యులేనని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, హెచ్‌ఆర్‌ఏ అంశంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో చర్చించినట్లు తెలిపారు. ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్న పోలీసుల కష్టానికి తగిన గుర్తింపు, సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అనంతరం హెచ్‌ఎండీఏ నిధులతో నాగన్‌పల్లి రోడ్ నుంచి మూడో బెటాలియన్ ప్రధాన ద్వారం వరకు నిర్మించిన అప్రోచ్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. బెటాలియన్‌లో అతిథి గృహంతో పాటు అవసరమైన ఇతర సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గత రెండున్నరేళ్లలో నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ. 700 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

# మెరుగైన వైద్యం అందించాలి...

## హాస్టల్ విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే KR నాగరాజు గారు...



హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వర్ధన్నపేట ఎస్టీ ట్రైబల్ హాస్టల్ విద్యార్థులను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు పరామర్శించారు.వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎస్టీ ట్రైబల్ గర్ల్ హాస్టల్ విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు వెంటనే వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించి,వారికి ధైర్యాన్ని చెప్పారు.విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు.వైద్యులు వెంటనే స్పందించి విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించారన్నారు.విద్యార్థినులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని,అంతేకాకుండా పూర్తి స్థాయిలో కోలుకునే వరకు వైద్యులు నిరంతరం పర్యవేక్షించాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు.కలెక్టర్,ఉన్నతాధికారులతో మాట్లాడి సంఘటనకు గల కారణాలను తెలుసుకొని, వాటిని పరిష్కరించి భవిష్యత్తులో ఇలాంటివి మరోసారి జరగకుండా చర్యలు చేపడతామన్నారు.త్వరలో హాస్టల్ ను సందర్శించి అవసరమైన వసతులను పరిశీలించి అధికారులతో మాట్లాడి విద్యార్థినులకు అండగా ఉంటామన్నారు.ఎవరికి ఎలాంటి హాని కలగలేదని,రాత్రి లేదా ఉదయం వరకు కోలుకుంటారని వైద్యులు చెప్పారని,విద్యార్థినుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్,మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి,సొసైటీ చైర్మెన్ రాజేష్ ఖన్నా,మండల అధ్యక్షులు పోశాల వెంకన్న,పట్టణ అధ్యక్షులు ఈగ దామోదర్,మాజీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,నియోజకవర్గ,మండల,గ్రామ ముఖ్య నాయకులు,కౌన్సిలర్లు,సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ విజయవంతం చేయండి బేగరి రాజు

## - టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ బేగరి రాజు,

## - అలిండియా అంబేద్కర్ యువజన సంఘం నుంచి టిఆర్ఎస్ పార్టీలో మల్లెపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ చేరిక



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 03:)
టిఆర్ఎస్ పార్టీ పంచ జన్య విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, సిద్ధాంతాలు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు సోమవారం నాడు మొయినాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ సామాజిక న్యాయం తెలంగాణ రక్షణ సేన తోనే సాధ్యపడుతుందని అన్నారు, విద్యా, వైద్యం, ఉపాధి, వ్యవసాయం సామాజిక న్యాయం, ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదని కవితమ్మ తో సాధ్యపడిందని అన్నారు ఈనెల ఆగస్టు 6వ తేదీన సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక టిఆర్ఎస్ ఉండబోతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్ ప్రజాపతి మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షులు ఎండి అన్వర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ షాబాద్ మండల ఇంచార్జ్ నవీన్, టిఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల ఇన్చార్జి కరుణాకర్, టిఆర్ఎస్ గండిపేట్ మున్సిపాలిటీ ఇంచార్జ్ గులాం అసాద్ అలీఖాన్, టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కుమ్మరి పవన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మైనార్టీ నాయకులు యూనిస్, నాగారం కృష్ణ యాదవ్, శివ, చందు, తదితరులు పాల్గొన్నారు







